- జైలులో కేజ్రీవాల్ హత్యకు కుట్ర: సునీత
- ఉచితాలపై శ్వేతపత్రం ఇవ్వాలి: దువ్వూరి
- నాలుగేండ్ల డిగ్రీ విద్యార్థులకు పీహెచ్‌డీ చాన్స్
- పలు రాష్ట్రాల్లో బీజేపీకి జాట్‌ల సెగ
- పాఠశాలలకు 24 నుంచి వేసవి సెలవులు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ'లో..

సోమవారం MONDAY 22.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 298 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

సోమవారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-34. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి రాత్రి 3-27 వరకు. నక్షత్రం: హస్త రాత్రి 7-59 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-51 నుంచి మర్నాడు ఉదయం 6-37 వరకు. రాహుకాలం: ఉదయం 7-29 నుంచి ఉదయం 9-04 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: రాత్రి 1-15 నుంచి రాత్రి 3-03 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

- ఎల్లంపల్లి ఎడారి!



పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మంచిర్యాలకు తాగునీరు సరఫరాచేసే మిషన్ భగీరథ పంపుహౌస్ ప్రస్తుత దుస్థితి ఇది

- మిడ్‌మానేరు తడారి..



చెట్లు ఎండి, నేల బీడువారి ఎడారిని తలపిస్తున్న రాజన్న సిరిసిల్ల మాన్వాడలోని మధ్యమానేరు ప్రాజెక్టు

# ఎండుతున్న ఎల్లంపల్లి

**కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల పైసా ఉపయోగం లేదు. ఈ ప్రాజెక్టుతో ఒక చుక్క కూడా అదనంగా రాలేదు. ఒక్క ఎకరం ఆయకట్టు కూడా ఏర్పడలేదు. నీళ్లు పారలేదు. ఇదీ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, వాదనలు.**

*మరి ఇప్పుడేమంటున్నరు? రాష్ట్రంలో కరువుకు, కాల్వల్లో నీళ్లు లేకపోవడానికి, ప్రాజెక్టులు డెడ్ స్టోరేజీకి వెళ్లడానికి కాళేశ్వరం పిల్లర్లు కుంగడమే కారణం. పిల్లర్లు కుంగడంతో కాళేశ్వరం నీళ్లను కిందికి వదిలివేయడం వల్లే రాష్ట్రంలో నీటి సమస్య ఏర్పడింది.*

**ఈ రెండు వాదనల్లో ఏది నిజం? ఎన్నికలకు ముందు ప్రచారం చేసినట్టు కాళేశ్వరం వల్ల ఏ ఉపయోగం లేదా? అదే నిజమైతే కాళేశ్వరంలో నీళ్లు ఉన్నా, వదిలినా ఒక్కటే. ఈ కరువు రానే రాకూడదు.**

*మరి ఇప్పుడు చెప్తున్నట్టు కాళేశ్వరం నీళ్లు వదిలివేయడం వల్లే నీటి సమస్య ఉత్పన్నమైందంటే కాళేశ్వరం తెలంగాణకు వరదాయని అని ఒప్పుకున్నట్టే. పిల్లర్లు కుంగిన తర్వాత కూడా ప్రాణహిత నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా, చేయకపోవడం తప్పేనని చెంపలేసుకున్నట్టే!*

*మేడిగడ్డ నుంచి గోదావరి నీళ్లను అవసరమైనప్పుడు ఎల్లంపల్లిలోకి ఎత్తిపోసుకొని ఎక్కడికంటే అక్కడికి తరలించే అవకాశముండేది. ఒకవేళ పైనుంచి వరద వస్తే ఎల్లంపల్లి నుంచి కిందికి నీళ్లను వదిలేసిన సందర్భాలూ ఉన్నాయి. ఈ వెసులుబాటును గుర్తించకుండా కాళేశ్వరానికి నీళ్లు రివర్స్‌పంపింగ్ అని ఎన్నికలకు ముందు దుష్ప్రచారం చేశారు. మరి ఎల్లంపల్లికి కాళేశ్వరం నీళ్లు అవసరమే లేకపోతే ఇప్పుడు అదెందుకు ఖాళీగా ఉంది. ఏ నీళ్లతో దాన్ని నింపుతారు? ఇవి సాగునీటి నిపుణులు అడుగుతున్న ప్రశ్నలు.*

## అడుగంటిన అన్నపూర్ణ.. ఎడారిలా శ్రీరాజరాజేశ్వరం

- తాగునీరు అందించలేని లోయర్ మానేరు డ్యాం
- కాళేశ్వరంనీళ్లు రాక కళ తప్పుతున్న ప్రాజెక్టులు
- హైదరాబాద్‌లో మంచినీటికి మరింత కటకట
- ఎల్లంపల్లి డెడ్‌స్టోరేజీ నుంచి ఎత్తిపోసే యత్నాలు
- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కళకళలాడిన ప్రాజెక్టులు
- కేసీఆర్‌పై నెపంనెట్టేందుకే కాంగ్రెస్ ప్రయత్నాలు
- ఎల్లంపల్లిలో ప్రస్తుతం 6.75 టీఎంసీల నీళ్లే
- నిరుడు ఇదే టైంలో 13.5 టీఎంసీలతో కళకళ

కరీంనగర్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కళకళలాడిన ప్రాజెక్టులు నేడు వెలవెలబోతున్నాయి. నాడు 365 రోజులూ నిండు కుండలా దర్శనమిచ్చిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎండిపోతున్నది. దీంతో హైదరాబాద్‌కు మంచినీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. ఎల్లంపల్లి నుంచి ఇప్పటికే రోజుకు నాలుగు మిలియన్ గ్యాలన్ల నీటిని తగ్గించి తరలిస్తున్నారు. నాలుగు › 10వ పేజీలో

## ఇచ్చంపల్లి బరాజ్ కడితే..

### దేవాదులపై బీజేపీ దెబ్బ

- ఉమ్మడి వరంగల్ సాగుపై కేంద్రం కత్తి
- 'ఇచ్చంపల్లి' ప్రతిపాదనతో ప్రమాదం
- అదే జరిగితే నామమాత్రంగా 'సమ్మక్క'
- సమ్మక్క లేకుంటే దేవాదులకు నీళ్లుండవు
- ఉమ్మడి రాష్ట్రంలో 3 నెలలే పంపింగ్
- కేసీఆర్ హయాంలో సమ్మక్క నిర్మాణం
- ఇప్పుడు ఏడాదంతా దేవాదుల పంపింగ్
- 6.21 లక్షల ఎకరాల ఆయకట్టు
- దేవాదులను పూర్తిగా ఉమ్మడి వరంగల్ జిల్లాకే కేటాయించిన కేసీఆర్ › 10

### సీతారామ అగమ్యగోచరం

- ఇచ్చంపల్లి ఎత్తుతో సీతమ్మ బరాజ్ ఎడారే!
- 'అనుసంధానం' పేరుతో బీజేపీ కుట్రలు
- తమిళనాడుకు గోదావరి తరలింపు కుట్ర
- కేంద్రంపై రాజకీయ పార్టీలు ఆక్రోశం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు కోసం ఉన్నట్టుండి బీజేపీ కొత్త రాగం ఎత్తుకున్నది. ఎన్నికల్లో తన స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణను సమిధ చేయాలని చూస్తున్నది. నదుల అనుసంధానం పేరిట ఇచ్చంపల్లి నుంచి గోదావరి జలాలను తమిళనాడుకు తరలించే కుట్ర పన్నుతున్నది. ఇందుకు తెలంగాణను › 10వ పేజీలో



### అమెరికాలో ఇద్దరు తెలంగాణ విద్యార్థుల దుర్మరణం › 8

- ఫినిక్స్‌లో రోడ్డు ప్రమాదం
- ఘటనాస్థలంలోనే మృతి

### ఒకే కాన్పులో ఆరుగురి జననం › 8

పాకిస్థాన్ మహిళ ప్రసవం అత్యంత అరుదైన ఘటన

### సరిపడా నిద్రలేకపోతే షుగర్ ముప్పు

- 6 గంటల కంటే తక్కువ నిద్రిస్తున్న వారికి రిస్క్
- బ్రిటన్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి › 8



మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో మహిళా రైతుకు ధైర్యం చెప్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కాదు రైతులను టచ్ చెయ్ రేవంత్

- ఆరు గ్యారెంటీలను టచ్‌చెయ్.. మాటతప్పడం, అబద్ధాలాడటం నీ నైజం
- అబద్ధాల్లో నీకు ఆస్కార్ ఇయ్యాలె.. రైతులకు నువ్వు క్షమాపణ చెప్పాలె
- ఇందిరాగాంధీ మోసం చేస్తే.. మెదక్‌ను కేసీఆరే అభివృద్ధి చేసిండు
- నిన్ను మెదక్‌కు రప్పించిన ఘనత కూడా కేసీఆర్‌దే: హరీశ్‌రావు ధ్వజం
- బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేసిన మాజీ మంత్రి

మెదక్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): 'నువ్ టచ్ చేయాల్సింది మా ఎమ్మెల్యేలను కాదు.. బాధల ఉన్న రైతులను టచ్ చెయ్.. ఆరు గ్యారెంటీలను టచ్ చెయ్..' అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హితవు పలికారు. 'మా ఎమ్మెల్యేలను కొంటే ఇద్దరిని కొనొచ్చు. కానీ, తెలంగాణ ప్రజల › 3వ పేజీలో




### కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజల ఆస్తులు భూములు, బంగారాన్ని ముస్లింలకు పంచేస్తుంది

- ముస్లింలకే మొదటి హక్కు అని ఆ పార్టీ చెప్పింది
- అధికారంలోకొస్తే తల్లులు, చెల్లెళ్ల తాళిబొట్లనూ వదలదు
- దేశ ప్రజల కష్టార్జితం చొరబాటుదారుల పాలే
- కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రవ్యాఖ్యలు › 11

# ఖమ్మం టికెట్ లొల్లి మళ్లీ ఢిల్లీకి!


- కాంగ్రెస్ అభ్యర్థిపై నాయకుల మధ్య కుదరని ఏకాభిప్రాయం
- ఢిల్లీ రావాలని నేతలకు ఏఐసీసీ పెద్దల నుంచి పిలుపు
- రఘురాంరెడ్డికి టికెట్ ప్రతిపాదనపై భట్టి, తుమ్మల నిలదీత

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కథ మళ్లీ మొదటికొచ్చింది. అభ్యర్థి ఎంపికపై జిల్లా నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవటం ఏఐసీసీకి తలనొప్పిగా మారింది. ఖమ్మం కాంగ్రెస్‌లో ముగ్గురు కీలక నేతల ఆధిపత్య ధోరణి మధ్య ఎంపీ అభ్యర్థి ఖరారు కాలేదు. దీంతో విజయావకాశాలు తగ్గిపోతున్నాయని పార్టీ శ్రేణులు ఒకవైపు, నామినేషన్ల దాఖలుకు గడువు దగ్గర పడుతున్నదని అధిష్ఠానం ఇంకోవైపు ఆందోళనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు (ఒకరు డిప్యూటీ సీఎం) వెంటనే ఢిల్లీ రావాలని ఏఐసీసీ నుంచి పిలుపు వచ్చినట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం. ఆ ముగ్గురు.. అభ్యర్థి ఎంపికపై ఏకాభిప్రాయంతో హస్తినకు వెళ్తారా? లేదా నిర్ణయాన్ని మీరే తేల్చండని ఏఐసీసీకి వదిలేస్తారా? అనేది ఇప్పుడే చెప్పలేమని జిల్లా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.



**అసలేం జరిగిందంటే..**

ఖమ్మం ఎంపీ టికెట్‌ను తమ కుటుంబ సభ్యులకే ఇవ్వాలని జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రయత్నిస్తున్నారు. ఈ మూడు కుటుంబాలకు కాకుండా వేరే వ్యక్తికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం తేల్చి చెప్పింది. దీంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి › 10వ పేజీలో






# కష్టాల్లో రైతులు.. ప్రచారంలో నేతలు


- వడగండ్ల వానతో అరిగోస పడుతున్న అన్నదాతలు
- ధాన్యం నీళ్ల పాలవుతున్నా..కన్నెత్తి చూడని నాయకులు
- పక్క రాష్ట్రాల్లో ప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ బిజీ
- అకాల నష్టంపై సమీక్షా లేదు.. ప్రభుత్వ ప్రకటనా లేదు
- సర్కారు తీరుపై మండిపడుతున్న రైతన్నలు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): అకాల వర్షాలతో పంటలు నష్టపోయి, ధాన్యం నీళ్లపాలై పుట్టెడు దుఃఖంలో రైతులు కొట్టుమిట్టాడుతుంటే... సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉన్నారు. రైతులేమైతే మాకేంటి... ఎన్నికలే ముఖ్యం, రాజకీయాలే ప్రాధాన్యం అనేలా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల ప్రచారానికి ఉన్న సమయం తమను పరామర్శించేందుకు లేదా ? అని బాధిత రైతులు › 3వ పేజీలో

- కెమెరాలో పిడుగు



భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో తాటిచెట్టుపై పడుతుండగా కెమెరా కంటికి చిక్కిన పిడుగు



### కాంగ్రెస్‌ను ఓడిస్తే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆగిపోతుంది

- యాదగిరి నర్సన్న సాక్షిగా ఆగస్టు 15లోపు రుణమాఫీ
- వడ్లకు రూ.500 బోనస్ వచ్చే సీజన్ నుంచి ఇస్తం
- నాతోపాటు కోమటిరెడ్డి మాత్రమే సీఎం పదవికి అర్హుడు
- భువనగిరి కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే మహిళలకు ఫ్రీ బస్ బంద్ అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్‌కు › 10వ పేజీలో

### 65 ఏండ్లు దాటినా ఆరోగ్య బీమా

- వయో పరిమితి తొలగించిన ఐఆర్‌డీఏఐ
- అనారోగ్య సమస్యలున్నా ఇన్సూరెన్స్
- వాయిదాల్లో ప్రీమియం చెల్లించే చాన్స్



ఆరోగ్య బీమా తీసుకునేందుకు ఇప్పటి వరకు ఉన్న ప్రతిబంధకాలు తొలగిపోయాయి. వయసు తారతమ్యం లేకుండా ఎవరైనా ఇన్సూరెన్స్ తీసుకోవచ్చంటూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అంతేకాదు, గర్భిణుల కోసం ప్రత్యేక పాలసీ తీసుకురావాలని కూడా ఇన్సూరెన్స్ కంపెనీలను అదేశించింది. › 8



### రేవంత్, బాబుతో హైదరాబాద్‌కు ప్రమాదం

- అందుకే బీఆర్‌ఎస్ ఎంపీలు ఉండాలె
- రాజీవ్ రహదారిని ఎక్స్‌ప్రెస్ వే చేస్తా
- బండి చెప్తున్న లెక్కలు హాస్యాస్పదం
- ఐదేండ్లలో తెలంగాణ కోసం బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు గొంతు విప్పలే
- కాంగ్రెస్ పాలన అంతా వైఫల్యాలే
- 'నమస్తే తెలంగాణ'తో బీఆర్‌ఎస్ కరీంనగర్ అభ్యర్థి వినోద్ › 2